RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
మంగళవారం 30 జూన్ 2026
quicktodaynews.com
9



## 7న హలో మాదిగ.. చలో ఈది ముడి

# జయప్రదం చేయండి

**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్.నంద్రు నరసింహారావు మాదిగ**

**మాదిగ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా బూర్గుల ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక**

**మేడిపల్లి, జూన్29(క్విక్ టుడే న్యూస్):**

జూలై 7న చేపట్టనున్న హలో మాదిగ.. చలో ఈదిముడి విజయంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్.నంద్రు నరసింహారావు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మాదిగ మహిళా సమాఖ్య జిల్లా సదస్సును మనసురాబాద్ జిల్లా సన్నాహాకా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈదుముడి గ్రామంలో మ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్. నంద్రు నరసింహారావు మాదిగ, మాదిగ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి వీరమని మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు బండి సబితా మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గద్దల రవి కుమార్ మాదిగ, మాదిగ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాదిగ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా బూర్గుల ధనలక్ష్మి మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

